Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 168 | హైదరాబాద్ | బుధవారం | 28 -02 - 2024 | పేజీలు: 8 | రూ.4/-










# 'మహాలక్ష్మి', 'గృహ జ్యోతి' పథకాల ప్రారంభం...

■ మహాలక్ష్మి కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ ■ గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ■ గ్యారెంటీలను నమ్మి ప్రజలు గెలిపించారు: సీఎం రేవంత్‌రెడ్డి ■ అందుకే ఆర్థిక ఇబ్బందులున్నా పథకాల అమలు: సీఎం రేవంత్‌రెడ్డి ■ అపోహలొద్దు.. నూటికి నూరు శాతం అన్నీ అమలు చేస్తాం: సీఎం రేవంత్ ■ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకాల వర్తింపు ■ తెల్లరేషన్ కార్డు ఉన్నవారికే వర్తింపు ■ మహిళ పేరుపై గ్యాస్ కనెక్షన్ ఉంటేనే రూ.500 సిలిండర్ పథకం వర్తింపు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను నమ్మే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. అందుకే ఆర్థిక ఇబ్బందులున్నా చిత్తశుద్ధితో ఒక్కో పథకం అమలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ సచివాలయంలో అభయహస్తం గ్యారెంటీల అమలులో భాగంగా.. 'మహాలక్ష్మీ పథకం' 'గృహ జ్యోతి' పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన పథకం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలను అమలు చేశామని సీఎం రేవంత్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూటికి నూరు శాతం అన్ని హామీలను అమలు చేస్తామని.. తెలంగాణ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారాయన. అలాగే.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాళ్లకే ఈ పథకాలు వర్తిస్తాయని మరోసారి స్పష్టత ఇచ్చారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ఇస్తున్నామని, అలాగే మహాలక్ష్మీ పథకం కింద సబ్సిడీతో రూ.500 సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.

### ఎమ్మెల్సీ కోడ్ వల్లే..

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తుక్కుగుడలో సోనియా గాంధీ హామీ ఇచ్చారు. సోనియా గాంధీ హామీ మేరకు కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారు. రెండు పథకాలను చేవెళ్ళలో ప్రారంభించాలి అనుకున్నాం. ఎమ్మెల్సీ కోడ్ వల్ల అక్కడి నుంచి సెక్రటేరియట్ కు మార్చాల్సి వచ్చింది. ప్రియాంక గాంధీ కోడ్ కారణంగా రద్దు చేసుకున్నారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్ నేతలను ఆ విషయంలో విడిచిపెట్టం.. కేటీఆర్ మాస్ వార్నింగ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే విడిచే పెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాస్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం నాడు అంబర్‌పేట బీఆర్ఎస్ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో జనం నుంచి ఒక్కటే మాట వినిపిస్తోందని.. తప్పుదారి కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఓటేశామని జనం అనుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చూసి మోస పోయామని జనం చెబుతున్నారని అన్నారు. గ్రేటర్‌లో గోషామహల్ మినహా అన్ని తామే గెలిచామని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలను జనంలోకి

వివరాలు 2లో

## ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా: బండి సంజయ్



**తెలంగాణ వీణ/కరీంనగర్:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ప్రధానంగా.. మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మధ్య సవాళ్లు ప్రతిసవాళ్ల పర్వం జోరుగా సాగుతోంది. ఇప్పటికే.. ఆరు పేర్లతో ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ విడుదల చేయగా.. అందులో కరీంనగర్ అభ్యర్థిగా మరోసారి బండి సంజయ్‌కు

వివరాలు 2లో

## ఖమ్మం లేదా భువనగిరి నుంచి రాహుల్ గాంధీ పోటీ..?



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి లోక్ సభ కు పోటీ చేయనున్నట్లు సమాచారం. ఖమ్మం లేదా భువనగిరి నుంచి బరిలో దిగుతారని తెలుస్తోంది. సోనియా ఖమ్మంలో పోటీ చేయాలని గతంలో టీపీసీసీ తీర్మానం చేసింది. కానీ ఆరోగ్యం, వయసు రీత్యా ఆమె రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఇక రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఉన్నారు. అక్కడ వయనాడ్ స్థానంలో కమ్యూనిస్టు పార్టీలు పోటీ చేయనున్నారు. అందుకే ఈ సారి .. తెలంగాణ నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే రాహుల్ టీం .. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యులతో సంప్రదింపులు జరిపింది. సర్వే రిపోర్టులు ఇతర అంశాలతో రెండు స్థాలను ఎంపిక చేసుకున్నారు. అందులో ఒకటి ఖమ్మం కాగా మరొకటి భువనగిరి. రెండు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలే. అయితే ఖమ్మం ఇంకా బలమైన సీటు. అక్కడ కాంగ్రెస్ కు ఇప్పుడు సరైన ప్రత్యర్థి లేదు. బీఆర్ఎస్ నుంచి నేతల వలసతో ఆ పార్టీ పూర్తిగా బలహీనపడింది. ద్వితీయ శ్రేణి క్యాడర్ కూడా పార్టీ మారిపోయింది. బీజేపీ ఉనికి దాదాపుగా లేదు. దీంతో ఖమ్మంలోనే రాహుల్ పోటీ చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. రాహుల్ పోటీ చేస్తే ఎన్నికల్లో మరింత ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ నేతల అంచనా. ఈ విషయంపై చీఫ్ ఖర్గేతో రేవంత్ చర్చించారని, దీంతో రాహుల్ అంగీకరించినట్లు వార్తలు వస్తున్నాయి.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. 9.80 లక్షల మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాయనున్నారు. నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించే ందుకు టెలిమానస్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు 14416 టోల్ ఫ్రీ నంబర్కు ఫోన్ చేయాలని, ఇది 24 గంటలూ అందుబాటులో ఉంటుందని చెప్పారు.అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో సంబంధిత విద్యార్థులకు రవాణా సదుపాయం కల్పించేందుకు ఆర్టీసీ బస్సులను అందు బాటులో ఉంచాలని ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మేనేజర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వెంకన్న తెలిపారు. విద్యా ర్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా మార్గదర్శకాలు రూపొందించినట్లు వెల్లడించారు. విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఇదిలా ఉంటె తెలంగాణ ఇంటర్మీ డియట్వార్షిక పరీక్షలకు హాల్టికె ట్లు విద్యార్థులే తమ హాల్టికెట్లను నేరుగా పొందేలా అధికార వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచింది. ప్రథమ ఇంటర్విద్యార్థులైతే ఎస్ఎస్సీ హాల్టికెట్నెంబరు, పుట్టిన తేదీని ఎంటర్చేయడం ద్వారా హాల్టికెట్లు పొందొచ్చు. ద్వితీయ ఇంటర్విద్యార్థులైతే రోల్నంబరు, గత ఏడాది హాల్టికెట్నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్చేసి పొందొచ్చు. బ్రిడ్జి కోర్సు విద్యార్థులైతే ఎస్ఎస్సీ పరీక్ష నంబరు, రోల్నంబరు, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్చేయడం ద్వారా హాల్టికెట్లను డౌన్లోడ్చేసుకోవచ్చు.

## ఎన్నికల్లో ఓటమి తప్పదని వారికి తెలుసు: ప్రధాని మోడీ

- రానున్న ఎన్నికల్లో తమకు ఓటమి తప్పదని వారికి తెలుసు - దేశ ప్రగతికి ప్రతిపక్షానికి రోడ్‌మ్యాప్ లేదు
- కాంగ్రెస్, కమ్యూనిస్టులు కేరళలో బద్ధ శత్రువులు
- ఇతర ప్రాంతాల్లో జిగ్రీ దోస్తులు: విరుచుకుపడిన ప్రధాని మోడీ



**తెలంగాణ వీణ/తిరువనంతపురం:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి వ్యతిరేకంగా బలమైన ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలపై ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారు కేరళలో బద్ధ శత్రువులని, కాని ఇతర రాష్ట్రాలలో 'చిరకాల ఉత్తమ మిత్రులు' (బిఎఫ్ఎఫ్‌లు) అని మోడీ పేర్కొన్నారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో బిజెపి రాష్ట్ర శాఖ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో మాట్లాడిన మోడీ ప్రతిపక్షాల ధోరణిని

వివరాలు 2లో

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సల్స్ మృతి

**తెలంగాణ వీణ/రాయపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులలో నలుగురు నక్సలైట్లు మరణించారు. జంగ్లా పోలీసు స్టేషన పరిధిలోని అటవీ ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన చోటు చేసుకుంది. నక్సల్స్ కోసం వేర్వేరుగా జిల్లా రిజర్వ్ గార్డు(డిఆర్‌జి), సిఆర్‌పిఎఫ్ బృందాలు అడవిలో గాలింపు జరుపుతున్న సందర్భంగా డిఆర్‌జి గస్తీ బృందాలకు ఛోటే తుంగలి అటవీ ప్రాంత సమీపంలో నక్సల్స్ ఎదురుపడ్డారు. దీంతో వెంటనే అప్రమత్తమైన డిఆర్‌జి బృందాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి ఇప్పటి వరకు నక్సల్స్‌కు చెందిన నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. నక్సల్స్ కోసం గాలింపు కొనసాగుతోందని ఆయన చెప్పారు.



## కాంగ్రెస్ నేతలను ఆ విషయంలో విడిచిపెట్టం.. కేటీఆర్ మాస్ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లాలని అన్నారు.

**కాంగ్రెస్ నేతలు ఆ మాట చెబితే తన్నేవారు**

కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ఎన్నికల సమయంలో అందరికీ అన్నీ ఇస్తామని చెప్పి... ఇప్పుడు కొందరికే కొన్ని అంటున్నారని మండిపడ్డారు. సీఎం కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి జనం సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో18 ఏళ్లు నిండిన కోటి 67 లక్షల మంది మహిళలు ఉన్నారని.. అందరికి రూ. 2500 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 17వ తేదీకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు నిండుతాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చ లేకపోతే బొంద పెడతామని హెచ్చరించారు. మార్పు అని ఓటేస్తే రేవంత్ ప్రభుత్వం తమ కడుపు కొట్టిందని ఆటో డ్రైవర్లు బాధ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కోటి 37 లక్షల 50 వేల కరెంట్ మీటర్లు ఉన్నాయని.. వాళ్లలో కొంత మందికి మాత్రమే గృహజ్యోతి ఇస్తామని చెబుతున్నారని అన్నా రు. ఇదే విషయం ఎన్నికల ముందు చెబితే కాంగ్రెస్ నేతలను తన్ని పంపేవారని మండలించారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌పై గులాబీ జెండా ఎగరాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం కల్పించింది అధిష్ఠానం. కాగా.. ఇప్పటికే ప్రచార పర్వాన్ని మొదలు పెట్టిన బండి సంజయ్.. ప్రజాహిత యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందిస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. మళ్లీ ఎన్నడూ హిందుత్వం గురించి మాట్లాడబోనంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. మరి.. కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే పొన్నం ప్రభాకర్ తన మంత్రి పదవికి రాజీనామా చేసి.. రాజకీయ సన్యాసం చేస్తారా అంటూ సవాల్ విసిరారు. హుస్నాబాద్ ప్రజాహిత యాత్రలో మాట్లాడిన బండి సంజయ్.. తనను ఆడిపోసుకోవడమే కేటీఆర్, పొన్నం ప్రభాకర్ పనిగా పెట్టుకున్నారంటూ తీవ్రస్థాయి దుయ్యబట్టారు. తాను హామీలు అమలుపై ప్రశ్నిస్తే దాడులు చేయడమేంటని ప్రశ్నించారు. ఏం తప్పు చేశానని తనను అరెస్ట్ చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.పొన్నం ప్రభాకర్ తల్లిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. మంత్రి పొన్నం తన తల్లిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అని పొన్నం ప్రభాకర్ అన్న మాట నిజం కాదా అని నిలదీశారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మోదీ సర్కార్.. రూ. 697 కోట్లు వెచ్చించిందని బండి సంజయ్ వివరించారు. ప్రజలపక్షాన పోరాడితే తనపై వందకుపైగా కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. పొన్నం ప్రభాకర్ ఏరోజైనా ప్రజల కోసం కొట్లాడారా అని నిలదీశారు. ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫేస్టోలో ఇచ్చిన 423 హామీలను అమలు చేయాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు.కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా హామీలను అమలు చేయడమంటే ప్రజలను మోసం చేయడమేనని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ పదేళ్లలో 5 లక్షల కోట్ల అప్పు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లోనే 10 వేల కోట్ల అప్పు చేసిందని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## ఎన్నికల్లో ఓటమి తప్పదని వారికి తెలుసు: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆక్షేపించారు. దేశ పురోభివృద్ధి కోసం ప్రతిపక్షాల వద్ద రోడ్‌మ్యాప్ లేదని, అందుకే అవి రానున్నన లోక్‌సభ ఎన్నికలలో గెలవలేమని దృఢాభిప్రాయంతో ఉన్నాయని, ఆ కారణంగానే వాటి నేతలు తనను దుర్భాషలాడుతున్నారని మోడీ ఆరోపించారు. 'కాంగ్రెస్, కమ్యూనిస్టులు కేరళలో పరస్పరం శత్రుభావంతో మెలగుతుంటాయి. కాని ఇతర రాష్ట్రాలలో అవి బిఎఫ్‌ఎఫ్‌లు అంటే చిరకాల ఉత్తమ మిత్రులు' అని ప్రధాని అన్నారు. కేరళ ముఖ్యమంత్రి (పినరయి విజయన్) అవినీతికి, కుంభకోణాలకు పాల్పడుతుంటారని కాంగ్రెస్ ఆరోపించిందని, వామపక్ష ప్రభుత్వాన్ని ఫాసిస్ట్‌గా ఆ పార్టీ అభివర్ణించిందని మోడీ చెప్పారు. 'అందుకు ప్రతిస్పందనగా కమ్యూనిస్టులు కాంగ్రెస్ కార్యకర్తలపై లాఠీచార్జి చేయించారని, ఆ పార్టీ పూర్వపు ప్రభుత్వాలకు వివిధ కుంభకోణాలలో ప్రమేయం ఉందని ఆరోపించారు. అయితే, కేరళ వెలుపల ఇండియా కూటమి సమావేశాలలో వారు కలసి కూర్చుంటారు, సమోసాలు, బిస్కట్లు తింటారు, తేనీరు తాగుతారు' అని మోడీ వాటి అసంబద్ధత గురించి ప్రస్తావిస్తూ చెప్పారు.'అందువల్ల తిరువనంతపురంలో వారు ఒక విషయం చెబుతారు. ఢిల్లీలో వేరే విధంగా మాట్లాడతారు. కేరళ ప్రజలు రానున్న లోక్‌సభ ఎన్నికలలో వారి నయవంచనకు సమాధానం ఇస్తారు' అని మోడీ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో రెండు అంకెల సీట్లతో బిజెపిని ఆశీర్వదించాలని కేరళ ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. వోటు బ్యాంకు కోణంలో ఏ రాష్ట్రాన్నీ బిజెపి చూడదని మోడీ నొక్కిచెబుతూ, గడచిన పది సంవత్సరాలలో ఇతర బిజెపి పాలిత రాష్ట్రాల వలె కేరళ అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనం పొందిందని ప్రధాని తెలియజేశారు. కేరళ ప్రజల కలలు, ఆకాంక్షల సాఫల్యానికి వీలుగా అన్ని విధాల కృషి చేస్తామని తాను గ్యారంటీ ఇస్తున్నానని మోడీ చెప్పారు.

# 'మహాలక్ష్మి', 'గృహ జ్యోతి' పథకాల ప్రారంభం...

(మొదటి పేజీ తరువాయి)

కట్టెలపొయ్యి నుంచి గ్యాస్ సిలిండర్ ను ఆనాడే తక్కువకు ఇందిరా గాంధీ ఇచ్చారు. యూపీఏ హయాంలో కాంగ్రెస్ దీపం పథకం తీసుకొచ్చింది. రూ.400 కేగ్యాస్ సిలిండర్ అందించింది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ.1200కు సిలిండర్ రేటు పెరిగింది. మోదీ గ్యాస్ ధరలు పెంచితే కేసీఆర్ సబ్సీడీ ఇవ్వలేదు. మా ప్రభుత్వం నిబద్ధతతో ఉంది.. ఎట్టి పరిస్థితుల్లో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తాం. ఎవరు ఎలాంటి శాపాలు పెట్టినా...అపోహలు ప్రచారం చేసినా పథకాలు ఆగవు. సోనియా గాంధీ హామీ ఇస్తే శిలాశాసనం. ఆమె ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేస్తుంది ఈ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలాగా పాలన చేస్తాం. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటాం అని సీఎం రేవంత్ అన్నారు.

**ఉచిత విద్యుత్‌పై ఆ ప్రచారం నమ్మొద్దు: డిప్యూటీ సీఎం భట్టి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల స్కీమ్‌ను దేశం అంతా చూస్తోందని.. ఇదొక విప్లవాత్మకమైన ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. "అమలుకాని ఆరు గ్యారెంటీల హామీ కాంగ్రెస్ ఇచ్చినట్లు బిఆర్ఎస్ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజు నుంచే విమర్శలు చేస్తోంది. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు జేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని అందరం పట్టుదలతో ఉన్నాం. అరకొర నిధులతో జీతాలు ఇస్తూనే, పథకాలు అమలు చేస్తున్నాం.ఇప్పుడు ప్రారంభించిన గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలువబోతున్నాయి. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించడమే ఇందిరమ్మ రాజ్యం అంటే. 200 యూనిట్లు అమలు అంటే కోతలు అని ప్రచారం చేస్తున్నారు. 200 యూనిట్ల వరకు రేపు మార్చి నుంచి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉచితంగా కరెంట్ ఇవ్వబోతున్నాం. అర్హత కలిగిన వారందరికీ ఉచిత 200 యూనిట్ల విద్యుత్ ఇస్తాం. బీఆర్ఎస్ నేతలు బోగస్ ప్రచారం చేస్తున్నారు.. వాటిని నమ్మొద్దు అని భట్టి పిలుపు ఇచ్చారు.

**ఇతర మంత్రులు..**

భవిష్యత్తులో తెల్లకార్డు ఉండి ఎల్పీజీ కనెక్షన్ ఉంటే.. మహాలక్ష్మీ పథకం వర్తింపజేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం సుమారు 40 లక్షల మంది బల్దిదారులున్నారని.. లబ్దిదారుల జాబితాలో ఇప్పుడు లేనివారిని త్వరలోనే చేరుస్తామని చెప్పారాయన. మరో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రభుత్వం కొలువుదీరాక రెండు పథకాలు.. ఇప్పుడు మరో రెండింటిని ప్రారంభించామని.. నూటికి నూరు శాతం అన్ని పథకాలు అమలు చేస్తామని అన్నారు.

# 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్- 2

**- వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు - రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో 5 లక్షల మందికి ఉద్యోగాలు - వైరస్ భయాలన్నింటికీ హైదరాబాద్ ప్రపంచానికి ఆశాదీపం - బయో ఏసియా సదస్సు 2024 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** త్వరలోనే హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రెండవ ఫేజ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్‌లో మంగళవారం ప్రారంభమైన హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ బయో ఏషియా 2024 సదస్సును పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్సెలెన్స్ 2024 అవార్డుకు ఎంపికైన నోబెల్ బహుమతి గ్రహిత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్.సెమెంజాను సిఎం అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సెమెంజాకు అవార్డును అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "మూడు వందల ఎకరాల్లో రూ.2000 కోట్ల పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. లక్ష కోట్ల పెట్టుబడులతో పది ఫార్మా విలేజీల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. దీంతో మౌళిక సదుపాయాలతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. దీంతో రాష్ట్రంలో 5 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సెక్టార్లలో ఈ ఫార్మా విలేజ్ లను ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఒక గంట ప్రయాణ దూరంలోని అత్యంత సమీపంలో వీటిని ఏర్పాటు చేస్తున్నందున ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలందరికీ ఎంతో సదుపాయంగా ఉంటుంది.." అని సిఎం అన్నారు.కరోనా సమయంలో కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలున్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న బయోఏషియా సదస్సు కీలకంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బయోసైన్స్ రాజధానిగా హైదరాబాద్ నేడు యావత్ మానవాళికి ఒక భరోసాగా నిలిచిందని పేర్కొన్నారు. వైరస్ భయాలను ధీటుగా ఎదుర్కోగలమనే నమ్మకాన్ని హైదరాబాద్ కలిగించిందని, ఇప్పుడు ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడు వ్యాక్సిన్లలో ఒకటి హైదరాబాద్ లోనే ఉత్పత్తి అవుతోందని సిం గుర్తు చేశారు.ఆరోగ్య భద్రత విషయంలో ప్రపంచంలోని అందరి సమస్యలు ఒకేలా ఉన్నాయని కోవిడ్ నిరూపించిందని, అయితే సమస్యల పరిష్కారాలను కూడా మనం కలిసికట్టుగానే సాధించాలని సిఎం సూచించారు. ఒక్క బయో సైన్సెస్ లోనే కాదు, ఐటీ-సాఫ్ట్ వేర్, రీసెర్చ్, స్టార్టప్ రంగాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ ను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతర్జాతీయ, దేశీయ సంస్థలు ఇక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన అనుకూల వ్యవస్థలను బలోపేతం చేశామన్నారు. చిన్న స్టార్టప్ లు, పెద్ద కార్పొరేట్ కంపెనీలకు వారధిగా నిలిచే ఎంఎస్ఎంఈ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. " మీరు నింగిలోని తారల వద్దకు చేరాలని కలలు కంటే.. మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్లే రాకెట్ లా మా ప్రభుత్వం పనిచేస్తుంది " అని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు భారీ స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. ఏటా 5 కోట్ల డోసుల వ్యాక్సిన్ల ఉత్పత్తే లక్ష్యంగా ప్రఖ్యాత టకేడా సంస్థ ఇక్కడి బయోలాజికల్-ఈ సంస్థతో కలిసి హైదరాబాద్ లో తయారీ కేంద్రం నెలకొల్పడాన్ని స్వాగతించారు. వైరస్ ల వల్ల ప్రపంచంలో నెలకొన్న భయాలకు హైదరాబాద్ నుంచి నమ్మకాన్ని కల్పిస్తున్నామని సీఎం అన్నారు. జర్మనీకి చెందిన మిల్టేనీ సంస్థ తన రీసెర్చ్ సెంటర్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేసిందని చెప్పారు. మానవాళికి మంచి చేసే చర్చలు, ముందడుగుతో హైదరాబాద్ బయో ఏషియా సదస్సు విజయవంతం కావాలని సిఎం ఆకాంక్షించారు.

**పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం**

పెట్టుబడులకు తెలంగాణ ఎంతో అనుకూలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ తో పాటు జిల్లాల్లో కూడా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. బయో ఆసియా 2024 సదస్సు సందర్భంగా పలు దేశాల ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైదరాబాద్ లోని హెచ్ఐసిసిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ భౌగోళిక స్థితిగతులు, ఇతర అంశాలపైన సిఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు. హైదరాబాద్ లో భిన్నత్వంలో ఏకత్వం ఉందని, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు.హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో లీడర్ గా ఉందని, మరిన్ని రంగాల్లో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వ చొరవ కారణంగానే హైదరాబాద్ లో ఫార్మా విస్తరించిందన్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తెలంగాణలోని ఏ ప్రాంతానికి వెళ్లడానికైనా గంటన్నర సమయం సరిపోతుందన్నారు. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కూడా పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్ ను పూర్తి చేస్తామన్నారు. హెల్త్ కేర్ రంగంలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నామని వెస్ట్రన్ ఆస్ట్రేలియా మంత్రి సాండర్సన్ తెలిపారు.కాగా భారతదేశంలో తొలి కమర్షియల్ ఆఫీస్ హైదరాబాద్ లోనే ప్రారంభిస్తున్నట్లు ఆమె సిఎం రేవంత్ రెడ్డికి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వివరించారు. హెల్త్ కేర్, హెల్త్ టూరిజం, హెల్త్ స్కిల్లింగ్ ల్లో పెట్టుబడులకు అవకాశాలున్నాయని వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి శ్రీధర్ బాబులు ఈ సందర్భంగా సూచించారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెర్మీజూర్గన్స్ కూడా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో సమావేశమయ్యారు. తెలంగాణ వ్యవసాయ రంగంలో పెట్టుబడులను పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి శ్రీధర్ బాబులు వారికి సూచించారు.ప్రధానంగా వ్యాపార పంటలపైన దృష్టి సారించాలన్నారు. తెలంగాణలో 26 రకాల పంటలను పండించగలిగే భూములున్నాయని వారు వరించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉందన్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నట్లు జెర్మీజూర్గన్స్ కు ముఖ్యమంత్రి తెలియజేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని తనను కలిసిన బెల్జియం అంబాసిడర్ డెడిర్ వాండర్ హసక్ కు సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి మరికొందరు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. కావాల్సిన భూమితో పాటు ఇతర సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు.

# పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా ఆరు గ్యారంటీలు : భట్టి విక్రమార్క

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలోని పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా ఆరు గ్యారంటీలను రూపొందించామని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు గ్యారంటీలను ఇవాళ అమలు చేసింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ స్కీములను ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.500 లకే గ్యాస్ సిలిండర్ స్కీము మహిళలకు చాలా ఊరట ఇస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకంలో లబ్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. లోపాలు గుర్తించి ఈ పథకంలో మార్పులు చేసుకుంటూ వెళ్తామని చెప్పారు. త్వరలో నేరుగా లబ్ధిదారులు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పొందేలా ఏర్పాట్లు చేస్తామని హామీ



ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందని అసహనం వ్యక్తం చేశారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన అన్ని గ్యారంటీలను అమలు చేసి తీరుతామని.. అందుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. మన దేశంలో కొన్నేళ్లుగా గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెరిగిన ధరల నుంచి సామాన్యులకు, మహిళలకు ఊరట ఇచ్చేందుకు గృహజ్యోతి పథకాన్ని ప్రకటించినట్లు తెలిపారు.

# ఆంధ్రాలో బిజెపికి అవకాశం

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** జయహో బిజెపిఆంధ్రలో మొదటి సారి -కేంద్రం లో మూడవ సారి అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఏలూరు, అమలాపురం, రాజమహేంద్రవరం, కాకినాడ, లోక్ సభ నియోజకవర్గాల బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అదితి గా దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్, పాల్గొన్నారు.రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు,మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్,ఈ కార్యక్రమం రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో జరిగింది.సభా స్థలి లో జ్యోతి ప్రజ్వలన చేసిన రాజ్ నాద్ సింగ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురందేశ్వరి. గారపాటి తపన చౌదరి కామెంట్స్ దేశ రక్షణ కోసం వేరే దేశం నుండి గతం లో ఆయుధాలు దిగుమతి చేసుకునే వాళ్ళం బీజేపీ అధికారం లోకి వొచ్చాక మనమే వేరే దేశానికీ ఎగుమతి చేసే స్థాయికి వోచామంటే బీజేపీ ప్రభుత్వం ఎంత కృషి చేసిందో గమనించగలరు.పురందేశ్వరి కామెంట్స్ ఏలూరు సభ ద్వారా ప్రత్యార్థులకు బీజేపీ సత్తా చాటబోతున్నాం.కార్యకర్తలు అందరు ఒకే సంకల్పం తో ముందుకు సాగాలి.ముందుగా వేదిక ముందుగా కూర్చున్న ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.కార్యకర్తలకు బీజేపీ అత్యంత గౌరవం ఇచ్చే పార్టీ, కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తలను గుర్తింపు ఇస్తుంది అనడానికి నిదర్శనం మన ప్రధాని మోడీ టీ అమ్మే స్థాయి నుంచి దేశాన్ని పాలించే స్థాయికి బీజేపీ గుర్తించింది.సమాజంలో ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ, ప్రతి రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్న పార్టీ బీజేపీ.రాష్ట్రము లో కూల్చివేత తో పరిపాలన ప్రారంభించిన ముఖ్య మంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి.మా తండ్రి అనేవారు భూమి ఈనిందా,అన్నట్లు ఇక్కడ బీజేపీ సభా ప్రగాణం లో జనాలు ఉన్నారు.రాజ్ నాధ్ సింగ్ కామెంట్స్ నాకు ఘన స్వాగతం పలికిన నా దేశ ప్రజలకు నమస్కారాలు. మీ ఉత్సాహం చూస్తుంటే ఆంధ్రప్రదేశ్ లోకూడా బీజేపీ ప్రభుత్వం వొస్తుంది అని నాకు అనిపిస్తుంది.కొన్ని రాష్ట్రాలలో అనేక ప్రభుత్వాలు ఏర్పడ్డాయి కాని అనేక అవినీతి ఆరోపణలు ఏర్పడ్డాయి కానీ మన బీజేపీ ఏర్పడి పది సంవత్సరాలనుండి ఒక్క అవినీతి ఆరోపణ లేకుండ పరిపాలన మోడీ నాయకత్వం లో కొనసాగుతుంది.కొంతమంది వేరే పార్టీ వాళ్ళు మూడో సారి బీజేపీ అధికారం లోకి రాలేదు అని అంటున్నారు. కానీ ప్రజలు అంటున్నారు నాలుగో సారి కూడా బీజేపీ ప్రభుత్వం మోడీ నాయకత్వం మాత్రమే వొస్తుందని.కొన్ని




ప్రభుత్వాలు అధికారం కోసం పని చేస్తాయి కానీ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సేవా చెయ్యడం కోసమే పని చేస్తుంది.భారతీయ జనతి పార్టీ ఏమి చెపుతుందో అది చేసి చూపిస్తుంది. కేంద్రం లో పూర్తిగా బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక జమ్మూ కాశ్మీర్ ను భారత్ లో విలీనం చేసిన సత్తా ఉన్న పార్టీ బీజేపీ. భారత దేశం లో ఉన్న ప్రతి స్త్రీకి న్యాయం జరగాలి అని ట్రిబల్ తలక్ ను రద్దు చేసి చూపించాం. మేము రెండో సారి అధికారం లోకి వొస్తే రామ మందిర నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పాము చెప్పినట్లు చేసి చూపించాం రాముడు తన సొంత ఇంటికి వెళ్ళాడు. ఇది బీజేపీ తో నే సాధ్యం. బాల రాముడు కి ప్రాణ ప్రతిష్ట చేసిన ఘనత బీజేపీ పార్టీ కె దక్కింది. అనేక ప్రభుత్వాలు మేము చేస్తాము అని చెప్పాయి కానీ ఎప్పుడు చేస్తారు కచ్చితంగా చెప్పలేక పోయారు. కానీ బీజేపీ చెప్పినట్లు చేసింది.ప్రపంచ ఆర్థిక సంస్థలు అన్ని చెపుతున్నాయి 2027 నాటికి భరత్ ఆర్థికంగా ఎదుగుతుంది అని.చంద్రయాన్2 చేసి భారత్ గర్వాంగా దేశ ప్రగతి చాటుదాం అనుకున్న తరుణంలో చంద్రయాన్ -2ఫెయిల్ అయింది శాస్త్రవేత్తలు బాధపడుతుంటే అధైర్య పడవద్దు అని దేశ ప్రధాని చెప్పారు చంద్రయాన్ -3ద్వారా ప్రపంచ దేశాలకు మన స్థాయిని సత్తాను చాటి చూపించాం.గతం లో భారత్ దేశాన్ని బలహీన దేశంగా చూసే వారు కానీ మోడీ ననాయకత్వం లో అతి పెద్ద బలమైన దేశంగా భారత్ ఉంది.ఉక్రెయిన్ రష్యా యుద్ధం జరుగుతా ఉంటే రష్యా ప్రధాని కి ఉక్రెయిన్ ప్రధానికి, అమెరికా ప్రసిడెంట్ కు ఫోన్ చేసి మీ దేశం లో జరిగే యుద్ధంలో నా దేశ విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉంది వారిని ఇండియా కు రప్పించడానికి యుద్ధం ఆపమంటే నాలుగు గంటలు యుద్ధం అపి మన దేశ విద్యార్థులు ను రప్పించిన ఘనత దైర్యం మన మోడీది.విశాఖపట్నం ఈ రాష్ట్రము లో అతి పెద్ద పోర్ట్ బీజేపీ మాత్రమే ఈ పోర్ట్ పనులు ఆల్రెడీ ప్రారంభంయ్యాయివ్యవసాయం లాభాదాయకం కాదని వొదిలేసి వేరే ప్రాంతాలకు రైతులు వెళ్లే వారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదు రైతుకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు మేలు చేసింది బీజేపీ. రాష్ట్రము లో పోలవరం పనులు పూర్తి చెయ్యడానికి కేంద్రం సిద్ధంగా ఉన్న రాష్టం మాత్ర అసలు సముఖంగా లేదని మోడీ గారు చెపుతున్నారు. ఈ రాష్ట్రము లో ఎటువంటి ప్రభుత్వం ఉందంటే ప్రజలకు అసలు అభివృద్ధి చేసే ఉద్దేశం లేదు కేంద్రం నుండి అనేక వేల కోట్లు నిధులు ఇస్తున్న అభివృద్ధి వైపు ఖర్చు చెయ్యడం లేదు.ఈ రాష్ట్ర ప్రభుత్వం నిక్కర్ మాఫియా ఇసుక మాఫియా, లకు అండగా ఉంటుంది.తెలుగు బిడ్డ పీవీ నరసింహ రావు గారిని కాంగ్రెస్ పార్టీ విస్మరించిన భరతీయ జనతా పార్టీ మాత్రం దేశం లో అత్యంత పురస్కరంతో సత్కరించాం.కొన్ని పార్టీలు కుటుంబ పాలనలో అధికారం ప్రజలు ఉండాలని కోరు కుంటూ కుటుంబం లోనే దేవుడ్ని చూడమంటాయి కానీ బీజేపీ పార్టీ మాత్రం ప్రజల్లో నే దేవుడ్ని చూస్తుంది. కొత్తగా ఓటర్ లిస్ట్ వొచింది మీరు బీజేపీ పార్టీ తరుపున వారికీ మన పార్టీ చేస్తున్న పనులు అభివృద్ధి గురించి తెలియజేయ్యండి.ఎందుకు బీజేపీ రావా లో చెపుతున్న - అభివృద్ధి కావాలా బీజేపీ రావాలిపెట్టుబడులు రావాలంటే బీజేపీ రావాలికోట్ల ప్రజలకు రేషన్ బియ్యం ఉచితంగా అందాలంటే -బీజేపీ రావాలిఅందరికి ఉద్యోగాలు రావాలంటే- బీజేపీ రావాలి.అవినీతి లేని పరిపాలన కావాలంటే -బీజేపీ రావాలిఆంధ్రప్రదేశ్ లో కూడా రాబోయే రోజుల్లో పార్లమెంట్ లో బీజేపీ సభ్యులు ఉంటారని నేను ఘంటా పథం గా చెప్పారు.

# క్రీడల్లోనూ రాజకీయాలు చేయటం

# వైసిపి దిగజారుడు తనానికి నిదర్శనం

**- బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ**
**కార్యక్రమంలో పాల్గొన్న చింతమనేని ప్రభాకర్**







**తెలంగాణ వీణ/పెదపాడు:** వైసిపి నాయకులు తమ అహంకారంతో రాష్ట్రంలోని క్రీడాకారుల జీవితాలను సైతం నాశనం చేస్తున్నారనీ, "ఆడుదాం ఆంధ్రా" అని కాకుండా "ఆడుదాం ఆటగాళ్ళ జీవితాలతో" అని కార్యక్రమాల పేర్లు పెట్టుకుంటే వైసిపి ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుందని ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విమర్శించారు.పెదపాడు మండలం పెదపాడులో మంగళవారం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ"వైసీపీ నేతల ఒత్తిళ్లతో సొంత రాష్ట్రంలో ఇమడలేక, తెలుగుతేజాలు ఎంతో మంది పక్క రాష్ట్రాలకు వెళ్లి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారనీ, తనదైన శైలిలో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే క్రికిటర్ హనుమ విహారి వైసీపీ నేతల ఒత్తిళ్లకు బలి కావాల్సి వచ్చిందని అన్నారు. వైసీపీ నేత కుమారుడిని మందలించిన పాపానికి విహారిని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించేలా కుట్ర చేశారనీ, విహారీ తప్పేమి లేదని టీం సభ్యులు ఒకపైపు స్పష్టంగా చెప్పినా వైసీపీ నేతల వేధింపులు ఆగలేదనీ, విహారీని కెప్టెన్ గా కొనసాగించాలని ఆశ్విస్ సహా అనేక మంది మద్దతుగా నిలిచారని అన్నారు. వైసీపీ నేతలు రాజరెడ్డి రాజ్యాంగాన్ని క్రికెట్ లో కూడా అమలు చేస్తున్నారనీ, క్రీడలను క్రీడలుగా మాత్రమే చూడాలి. అప్పుడే అసలైన ఆణిముత్యాలు బయటకు వస్తాయనీ, ఆంధ్ర రంజీ క్రికెట్ టీం ఓ మంచి ఆటగాడిని వైసీపీ నేతల అహం కారణంగా కోల్పోయిందనీ చింతమనేని అన్నారు. తనకు జరిగిన అన్యాయానికి మనస్తాపం చెందిన విహారీ ఇక పై తాను ఆంధ్ర టీం కు ఆడను అని ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారనీ, ఒక వైపు ఆడుదాం ఆంధ్రా అంటూ మరో వైపు క్రీడాకారులను అణగదొక్కుతోంది ఈ జగన్ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో వైసిపి చేసింది ఏమీ లేదనీ, దీనిపై యువతలో వ్యతిరేఖత ఎక్కువ అయ్యిందనీ, రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఆడదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటం చేసి, నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చారనీ, అందులోనూ అవినీతే జరిగిందని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోప్పన బాబ్జీ, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, వసంత సత్యనారాయణ బొప్పన కాశీబాబు, రైతు సంఘం అధ్యక్షులు విశ్వనాథం, జనసేన నాయకులు కోటప్రోలు సురేష్, గరికపాటి నాగేశ్వర రావు, కోటప్రొలు ఫణి , ముద్దని వెంకట రావు,గట్టెం పూర్ణ చంద్రరావు, లింగం మణికంత, చిరంజీవి, వి.రాజు సహా పలువురు టిడిపి జనసేన నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ - 2024

**- మూడు రోజుల మ్యాచ్ ల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు - రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపిఎస్**

**- ఉప్పల్ స్టేడియంలో మార్చి ఒకటి నుండి మూడు రోజుల పాటు రోజుకు రెండు టీ20 మ్యాచ్‌లు**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఫిబ్రవరి పదిహేడవ తేదీన ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 క్రికెట్ పోటీలలో భాగంగా మార్చి ఒకటి నుండి మూడవ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు మరియు ఏసిపిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ తరుణ్ జోషి ఐపీఎస్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, ఎస్బి ఏసిపి శ్రీధర్ రెడ్డి, మల్కాజిగిరి ఏసిపి పురుషోత్తం రెడ్డి, కుషాయిగూడ ఎసిపి నరేష్ రెడ్డి, ఏసీపీ నరేందర్ గౌడ్, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి మరియు బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# 'మల్లన్న' 6వ వారం

# ఆదాయం రూ.37,79,389

**తెలంగాణ వీణ/చేర్యాల:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి 6వ ఆదివారం సందర్భంగా రూ.37,79,389 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా శనివారం రూ.4,18, 183,ఆదివారం రూ.29,16,201, సోమవారం రూ.4,45, 005 ఆదాయం వచ్చిందన్నారు. వారి వెంట ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, కమిటీ సభ్యులు, అర్చకులు, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.



## పాస్టర్లకు అండగా ఉంటా...: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**తెలంగాణ వీణ/ఉప్పల్:** పాస్టర్లకు అండగా ఉంటా అని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ బండ భాయ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పాస్టర్స్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 5వ ఏటా అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ ,కమిటీ ప్రెసిడెంట్ తిమోతి , సామ్యూల్, రంగారావుసురేష్ పాల్, అడం రాజ్, దిద్యన్, రతనరజ్, తిమోత్, వర్తమానికులు దొడ్లవిల్సన్ , సందేశ్ పాల్గొన్నారు.


## వైసిపీ నుండి టిడిపిలోకి 140మంది చేరిక





**తెలంగాణ వీణ/అమరావతి:** వైసిపీ అరాచక పాలన నచ్చక నేడు పిట్టలవానిపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు ఎం. డి ఆఫ్జల్, గ్రామపార్టీ ప్రెసిడెంట్ రజాక్, ఫెడ్రిక్, సాగర్, బెజ్జం రమేష్ ఆధ్వర్యంలో కత్తివారిపాలెం 40మంది, హరిజనవాడ 30మంది, ముస్లింలు 70మంది బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి ఎం. ఎల్. ఏ అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారి చేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటపతి రాజు, శ్రీధర్ వర్మ, సాంబమూర్తి రాజు, సోహెల్, జునేద్, చందాని, బాజీ,సౌపాటి గ్లోరీ ఆనియట్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే వెన్నుముక : హెూంమంత్రి తానేటి వనిత



**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల/యర్నగూడెం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం, వారే పార్టీకీ వెన్నెముక అని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత బలమైన సంకేతాలు పంపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 175 కి 175 స్థానాలు గెలవాలనే లక్ష్యంతో గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జి గా హెూంమంత్రి తానేటి వనితను నియమించారు. గత నెల 25న నియోజక వర్గంలో ద్వారకా తిరుమల మండలం తొలి పర్యటన నుండి సోమవారం నల్లజర్ల మండలం పర్యటన వరకూ నాయకులు, కార్యకర్తలతో భేటీలు, సమావేశాలు నిర్వహించారు. పార్టీ కి కొంతకాలంగా దూరంగా ఉంటున్న కొద్దిమంది పార్టీ నాయకులను కలిసి వారిని తిరిగి యాక్టివ్ అయ్యేలా చేశారు. నాయకులు కాకుండా కార్యకర్తలను సైతం దగ్గరకు చెరదీసారు. ద్వారకా తిరుమల మండలం తిమ్మా పురం పర్యటనలో గ్రామానికి చెందిన బయ్యరపు ఏడుకొండలు (తండ్రి : పెద్ద దుర్గయ్య) అనే కార్యకర్త ఇటీవల మృతి చెందిన విషయం హెూంమంత్రి దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చాను. చిన్నస్థాయి కార్యకర్త ఇంటికి కూడా హెూం మంత్రి వచ్చి పరామర్శించడం, వారికి భరోసా ఇవ్వడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆశించిన తెలంగాణ కోసం తెలంగాణ వాదులు సమీక్షించుకోవాలి

**- పత్రికా సంపాదకులు కే. శ్రీనివాస్**







**తెలంగాణ వీణ/ఓయూ:** ఓయూలో రెండో రోజు సోషియాలజీ జాతీయ సదస్సు రాష్ట్రం రాకముందు ఆశించిన లక్ష్యాలు, ఆశయాల సాధనకు నేటి తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వాదులు సమీక్షించుకొని మెరుగైన సమాజం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ప్రముఖ పత్రికా సంపాదకులు కే .శ్రీనివాస్( ఆంధ్రజ్యోతి) పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో " తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ " అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు ఓయూ లో ప్రారంభమైంది. ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో రెండో రోజు మంగళవారం " రీకన్స్ట్రక్షన్ ఆఫ్ తెలంగాణ స్టేట్: పాలసీ ఇంటర్వెన్షన్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్స్" అనే అంశంపై ప్లీనరీ సెషన్ ను నిర్వహించారు. ఈ సెషన్ కు ప్రొఫెసర్ నీల రాములు చైర్మన్ గా వ్యవహరించగా గెస్ట్ స్పీకర్ గా హాజరైన పత్రిక సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణము అంటే భవనాలు కూల్చి కట్టడం కాదన్నారు. బంగారు తెలంగాణ అనే భావన ఒక అబద్ధపు ప్రచారమేనన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో పునర్నిర్మాణం గురించి పదేపదే మాట్లాడుతూ ఈ భావనను దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న ఉద్యమ సమాజాన్ని రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ వదిలివేశారన్నారు. ఇప్పుడు అదే ఉద్యమ సమాజం సమీక్షించుకొని గత ప్రభుత్వం లాగా చేయవద్దని ప్రస్తుత ప్రభుత్వంపై ఆకాంక్షల, అభివృద్ధి తెలంగాణ కోసం వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పునర్నిర్మాణం అనే భావనలో ప్రధానమైనవి సామాజిక తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ అని ఆయన వివరించారు. సామాజిక సమానత్వం తో పాటు అభివృద్ధిలో వివిధ వర్గాల ప్రజల, వివిధ రంగాల వ్యక్తుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందరం కలిసి రాష్ట్రం సాధించుకున్నట్లే అందరం కలిసి విధాన నిర్ణయాల్లో భాగస్వాములై అభివృద్ధి కోసం కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు. టిఆర్ఎస్ పార్టీకే కాకుండా కాంగ్రెస్ పార్టీ కూడా ఒక అభివృద్ధి విధానం లేదన్నారు. అభివృద్ధి అంటే కొంత సంక్షేమం, కొంత మౌలిక వసతుల కల్పనే కాదు ....దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో నైపుణ్యాల శిక్షణ, వస్తు ఉత్పత్తి రంగం, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీ మొదలైనవి ప్రాధాన్యత రంగాలుగా గుర్తించాలన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ధరలు పెరగడం అభివృద్ధి కాదన్నారు. తెలంగాణలో పెట్టే పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాల్సిన అవసరం ఉంది అన్నారు. ఒకసారి తమిళనాడు ద్రవిడియన్ మోడల్ ఆఫ్ డెవలప్మెంట్ ను పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. భాషా సంస్కృతుల పరిరక్షణతో పాటు సామాజిక అభివృద్ధి మిళితమై ద్రవిడియన్ మోడల్ డెవలప్మెంట్ ఉంటుందన్నారు. తెలంగాణ పార్టీ అని చెపుతున్న ఆ పార్టీకి ఒక సిద్ధాంతమే లేదన్నారు. చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ లకు ఎలాంటి తేడా లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ వనరులను ఉపయోగించుకోవాలని, ప్రతిభకు తగిన అవకాశాలు దక్కాలన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో విద్య, వైద్య రంగాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీల ప్రభుత్వాలు విద్య వైద్య రంగానికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నాయో చూసి ప్రభుత్వాలు నేర్చుకోవాలన్నారు. ఆముదాల పంట దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్న ఆముదాల ప్రాసెసింగ్ యూనిట్ తెలంగాణకు రాకుండా గుజరాత్ రాష్ట్రానికి ఎందుకు తరలి వెళ్ళింది అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో వర్షం పై ఆధారపడి ఎక్కువగా మెట్ట పంటలు సాగు చేస్తారన్నారు. కందులు ఎక్కువ పండిస్తున్నాం కానీ కందులు పండించిన రైతులకు లాభాలు దక్కడం లేదు కదా అని ఆందోళన వ్యక్తం చేస్తూ దీనికి కారకులు ఎవరని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఒక సీడ్ బౌల్ అని గొప్పగా చెప్పిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం సీడ్ రంగంలో చేసిన ప్రగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడిన 2014 తర్వాత నాటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఒక అభివృద్ధి విధానమే లేదన్నారు. రాజకీయ ఆదాయాల కోసమే పనులు ప్రాజెక్టులు చేపట్టారన్నారు. నేడు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కూడా మూసి ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారని ఇప్పుడు పెద్దగా చేపట్టాల్సిన ప్రాజెక్టు లేనందు వల్లే రాజకీయ ఆదాయాల కోసమే మూసి ప్రాజెక్టును గురించి ప్రాధాన్యత అంశంగా మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పులు తీసుకువచ్చి ప్రాజెక్టులు చేపట్టడం సులభమే కానీ అసలు వడ్డీల భారం ప్రజలపై పడదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఆకాంక్షల కనుగుణంగా రాష్ట్రంలో కొత్త అభివృద్ధి నమూనాకు అవకాశం ఉందా ? అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మూతపడిన అజంజాహి, సిర్పూర్ కాగజ్నగర్ మిల్లులను ఎందుకు పునరుద్ధరించడం లేదని ఆయన తెలంగాణ ప్రభుత్వాలను ప్రశ్నించారు. వీటిని పునరుద్ధరించడం అంటే కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన ఆర్థిక విధానాలను వ్యతిరేకించడమే అవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కూడా అనుకున్నవి చేపట్టవచ్చున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా చేశారు తప్ప చిన్న నీటి వనరులు, వ్యవసాయ రంగ సుస్థిర ప్రగతికి ఏం చేయలేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 20 లక్షల మంది నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించడం కుదరదు అన్నారు. అందువల్ల పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పత్తి పంట అధికంగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు ఎందుకు మూతపడ్డాయి అన్నారు. సంక్షేమ పథకాలు అవసరమే అయినప్పటికీ తెలంగాణ అభివృద్ధి కోసం ఆయా రంగాల వ్యక్తులను ప్రభుత్వమే భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత టీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలను భ్రష్టు పట్టించి శిథిలావస్థకు చేర్చారన్నారు. ఇంకా ఈ ప్లీనరీ సెషన్లో పొలిటికల్ సైన్స్ ఎమినెంట్ ప్రొఫెసర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలన విధానాలపై సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి పేరుతో అసమానతలను కెసిఆర్ ప్రభుత్వం పెంచిందన్నారు. నేడు విభిన్న రంగాల రంగాల్లో మార్పుతో కూడిన అభివృద్ధి నమూనా కావాల్సిన అవసరం ఉందన్న ఉందన్నారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలు మిళితమై ఉన్నాయి అన్నారు. విధాన నిర్ణయాల్లో సగమగ్రమైన దృక్పథం తోపాటు ఆయా రంగాల వ్యక్తుల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక ప్రగతి తో పాటు సామాజిక న్యాయం, రాజకీయ అధికారం, సామాజిక అధికారం మొదలైనవి తెలంగాణ అభివృద్ధి నమూనాలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్ఫై యూనివర్సిటీ ప్రొఫెసర్ కోటిరెడ్డి, ప్రొఫెసర్ గంటా చక్రపాణి లు ప్రసంగించారు. సోషియాలజీ జాతీయ సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి విష్ణు దేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బినవేని రామ్ షఫర్డ్లు పాల్గొన్నారు.

## ఎంతో గొప్ప నవల 'జీవనవిపంచి'



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** 'జీవనవిపంచి' ఎంతో గొప్ప నవల అని వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి పివిఎస్. కృష్ణకుమారి రచించిన 'జీవనవిపంచి' నవల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీగేయరచయిత, సాహితీవేత్త డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, కాలువ మల్లయ్య విశిష్ట అతిథిగా, ఆత్మీయ అతిథిగా మంథా భానుమతి హాజరయ్యారు. ఎన్నో కథలు, కవితలతో సాహితీ లోకానికి చిరపరిచితులు అని, ఆమె రాసిన నవల 'జీవనవిపంచి' స్వాతి మాసపత్రికలో అనుబంధ నవలగా వచ్చిందని, చాలా అద్భుతంగా ఉందని అన్నారు. ఎంతో అనుభవం ఉన్న రచయిత్రిలా నవల ఆద్యంతం మంచి శిల్పంతో గొప్పగా రాసారని ప్రశంసించారు. 40ఏళ్ళ క్రితం ఖండాంతర వివాహం చేసుకున్న దమయంతి జీవితాన్ని హృద్యంగా చిత్రించారని అన్నారు. తన భర్త పీవిజి. కృష్ణమూర్తి ప్రోత్సాహం, తన కుమారుడు శ్రీవాత్సవ, కోడలు మృణాళిని సహకారం తనకెంతో బలాన్ని ఇచ్చాయని రచయిత్రి కృష్ణకుమారి భావోద్వేగంగా ప్రసంగించారు. నవల ఆరంభంలోనే పరిచయమైన వైదేహి ద్వారా దమయంతి చరిత్ర, తన జీవన విపంచి చేసిన గానం తెలుసుకుని, చివరకు అనుకోని మలుపు తిరిగిన మంచి నవల 'జీవనవిపంచి' అని నవల చదివామనే తృప్తిని ఇస్తుందని అన్నారు. రచయిత్రి కృష్ణకుమారి కుటుంబ సభ్యులతో పాటు గంటి భానుమతి, అల్లూరి గౌరీలక్ష్మి, దుర్గ పాల్గొని అభినందించారు. మృణాళిని వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## మాదాపూర్‌లో ఘోరం.. వేగంగా వెళ్తున్న కారులో మంటలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** నగర పరిధిలోని మాదాపూర్ – కేపీహెచ్బీ కాలనీల మధ్య ఘోరం జరిగింది. ఈ మార్గంలో వేగంగా వెళ్తున్న కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కారును ఆపాడు. అందులో ఉన్న ప్రయాణికులను కిందకు దించేశాడు. ఇంజిన్‌లో నుంచి మంటలు చెలరేగినట్లు డ్రైవర్ తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఇంజిన్‌లో మంటలు చెలరేగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో మంటలు చెలరేగడంతో మాదాపూర్ – కేపీహెచ్బీ మధ్య భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు కారును రోడ్డు పక్కకు నెట్టేసి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## పేదల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సేవలు అభినందనీయం

**- ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావ్ పొలిమేర**



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ఏలూరులోని బిషప్ హౌస్ లో బిషప్ జయరావ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్. బాలస్వామి. పేదల జీవితాల్లో ఆనందాలు అందించటంలో ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని, రాష్ట్రంలోని పేద మధ్యతరగతి వర్గాలకు విద్య వైద్యము సహా పలు రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అందిస్తున్న సేవలు తీరు ఎంతో అభినందనీయం అని రోమన్ కతోలిక పీఠం ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావ్ పొలిమేర తెలిపారు. ఏలూరు విద్యానగర్ లోని బిషప్ హౌస్‌లో మంగళవారం ఉదయం బిషప్ జయరావ్ ను రాష్ట్ర ప్రభుత్వానికి క్రిస్టియన్ వ్యవహారాలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖల సలహాదారు డా. బాలస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ అగ్ర పీఠాధిపతిగా అదనపు భాద్యతలు స్వీకరించనున్న ఏలూరు బిషప్ జయరావ్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్, ఫాదర్ బాబు జార్జ్,సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియెల్, ఫాదర్ రాజు, ఫాదర్ బాల, ఫాదర్ మైకేల్, ఫాదర్ స్టీవెన్ థామస్ సహా పలువురు గురువులు పాల్గొన్నారు..

## వర్ధన్నపేటలో వరకట్న వేధింపులకు వివాహిత మృతి

**తెలంగాణ వీణ/వరంగల్ :** వరంగల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె శృతి మంగళవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. తమ బిడ్డ మృతికి అత్తింటి వరకట్న వేధింపులే కారణమని శృతి కుటుంబ సభ్యులు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మంగళవారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్, కృష్ణానగర్ కాలనీలలో సుమారు 50 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. ఆయా కాలనీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పనుల వివరాలు 1. శ్రీనివాస్ నగర్‌లో సీసీ రోడ్డు వేయడం.2. కృష్ణానగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్, ఓపెన్ జిమ్, వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్.ఈ కార్యక్రమంలో డీఈ రూప, వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ స్రవంతి, వర్క్ ఇనస్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ వేణుగోపాల్, సంక్షేమ సంఘ నాయకులు సుఖేందర్ రెడ్డి, మల్లా రెడ్డి, కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, వెంకన్న, నర్సింహా, బాలరాజు, కుమార్ గౌడ్, అశోక్ రెడ్డి, బాలరాజు, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, రంగు ప్రసాద్, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, శివాజీ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి ఆయా కాలనీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ హెూమ్‌కి టీవీ అందించిన ఫెవికాల్ చాంపినెస్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** వెంకట్ రెడ్డి నగర్ ఫెవికాల్ ఛాంపినెస్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ తో కలిసి రామ్ శంకర్ నగర్ లోని మమత ఓల్డ్ ఏజ్ హెూం లో టీవీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి మాట్లాడుతూ ఫెవికాల్ కంపెనీ వారి ఉత్పత్తులు వాడే కార్పెంటర్ సోదరుల ద్వారా సమాజ సేవ చేయాలని ఉద్దేశంతో వారికి ఆర్థిక సాయం అందించి ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు కార్పెంటర్ సోదరులతో చేయించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు సమాజంలో మా వంతు సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు ఇలాంటి అవకాశం అందించిన ఫెవికాల్ కంపెనీకి రుణపడి ఉంటామని కోరారు , అదేవిధంగా ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఉండే వృద్ధులకు నిత్యవసర వస్తువులు కొబ్బరి నూనె, జండూబామ్, బాదంపాలు ,బిస్కెట్ ప్యాకెట్ చాక్లెట్ అందరికీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫెవికాల్ కంపెనీ రీజినల్ మేనేజర్ అజయ్ ఠాకూర్ ,ఇంచార్జ్ ఫిరోజ్ అర్జున్, ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకురాలు భారతి కమలాకర్, క్లబ్ సభ్యులు మారేపు రవి ,పోలాస కనకా చారి విశ్వనాథుల రామకృష్ణ,నరసింహచారి, ధనుంజయ్, కటకమోజు సతీష్, వేమనూరి వేణు చారి,బాలు,లింగం, తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి ని కలిసి ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గం లో నీటి సమస్య రాకుండా చూడాలని ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలగు పనులకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, గ్రేటర్ బిఆర్ ఎస్ నాయకుడు సాయిజన్ శేఖర్ జల మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కిసాన్ సంఘీభావ ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు కదిలిరండి: కాంగ్రెస్ నేత వెంకటేష్



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :**కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఎల్ బి స్టేడియం నుండి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహిస్తున్న "కిసాన్ సంఘీభావ"ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ కె.వెంకటేష్ పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస మద్దతు ధర కు చట్ట బద్ధత కల్పించాలని ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా జరిగే ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేష్ కోరారు.ఈ ర్యాలీలో తెలంగాణ నలుమూలాల నుండి రైతులు, ప్రజాస్వామిక వాదులు, కార్మిక, విద్యార్థి, మేధావులు పాల్గొని బిజెపి నిరంకుశ పాలనను నిలదీయాలని అన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సిసి రోడ్డు సమస్యలను పరిష్కరించాలని మేయర్‌కు కాలనీ అధ్యక్షులు వినతి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ కాకతీయ నగర్ ధరణి కాలానీలలో నెలకొన్న భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ కే.సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ అధ్యక్షులు భాగ్య లక్ష్మి,ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ..నగర ప్రజలకు మౌళిక సదుపాయల కల్పనే లక్ష్యంగా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజి ఇతర నిర్మాణ పనులు ప్రణాళిక బద్దంగా చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల ఆనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,కాకతీయ నగర్ జనరల్ సెక్రటరీ యాదగిరి,ధరణి కాలనీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసు నాయక్, సందీప్, బద్రునాయక్, వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలోని పార్క్‌ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాం

**- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధి అడ్డగుట్ట లో గల పార్క్ పరిసరాలను, జిహెచ్ఎంసి మరియు హరికల్చర్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ అడ్డగుట్ట కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లోగల పార్కుని పరిశీలించడం జరిగిందని, పార్క్?ని అత్యుత్తమ సౌకర్యాలతో, ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పార్క్?కి వచ్చేలా వాతావరణం కల్పించాలని, పిల్లలు ఆడుకునేందుకు అనువుగా ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. వాకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజలకు ,వృద్దులకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ ట్రాక్ ను మరియు పార్క్ ను అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని, పార్క్ ను సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు. పార్క్ అభివృద్ధి పనుల వేగవంతంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని కోరారు. చెరువుల పూడికతీత నుంచి వచ్చే మట్టిని వినియోగించడానికి చర్యలు తీసుకోవాలనీ అధికారులకు సూచించారు. అదేవిధంగా కాలనీ లో, బస్తీలలో గల ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, హార్టికల్చర్ దాసు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను సత్కరించిన అరబ్ షాహ్ దర్గా కమిటీ సభ్యులు



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** ఫతే నగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ మార్కెట్లో ఉన్న అరబ్ షా బాబా దర్గాకు 30 లక్షల వ్యయంతో, కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభించి పూర్తిగా నిర్మించినందుకు ,అరబ్ షా బాబా దర్గా కమిటీ సభ్యులు, ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ని సన్మానం చేయడం జరిగింది.ఇంత అద్భుతమైన పనిని ఇంతవరకు చరిత్రలో ఎపుడు చేయలేదనీ, అలాగే రూపాయలు 70 లక్షల వ్యయంతో, నాల రిటర్నింగ్ వాల్ పనులను, కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణ రావు సహకారంతో, పూర్తిచేయడంతో కార్పొరేటర్ కి ధన్యవాదాలు తెలుపుతూ, ఇంకా కొన్ని చిన్న చిన్న పెండింగ్ పనులు పూర్తి చేస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ ను కోరడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అతి త్వరలో అంచనాలు వేయించి పనులను పూర్తి చేస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సలావుద్దీన్, మొహమ్మద్ నషు ఖాన్ ,షేక్ సమద్, అబ్దుల్ రజాక్, ఇక్ర మొదిన్, హాఫీజ్ వసీల్ , మొహమ్మద్ రియాజ్ , ఫిరోజ్ ఖాన్ పాల్గొనడం జరిగింది.

## బోయిన్ చెరువు అక్రమార్కులు ఎంతటివారైనా వదిలి పెట్టను

**- కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంఛార్జి.. బండి రమేష్**



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని చెరువుల పునరుద్ధరణకు మరియు పరిరక్షణకు తను కట్టుబడి ఉన్నానని, చెరువుల అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని బండి రమేష్ చెప్పుకొచ్చారు.మంగళవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్ పేట్ బోయిన్ చెరువు పరిసరాలను ఆకస్మికంగా నియోజకవర్గ నాయకులతో సందర్శించారు. చెరువు చుట్టు బఫర్ జోన్(ఎఫ్.టి.ఎల్) పరిధిలోని భూములను సుందరీకరణ పేరుతో అమ్ముకొని కోట్లాది రూపాయలను బి అర్ ఎస్ నాయకులు సంపాదించారని ఆరోపించారు. బోయిన్ చెరువు వాస్తవిక విస్తరణ ఉందా, లేదా సర్వే ద్వారా తనకు నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. చెరువు చుట్టూ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే కనీసం రెవెన్యూ,జి హెచ్ ఎమ్ సి అధికారులు చర్యలు తీసుకొనేందుకు కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందనీ ప్రశ్నించారు. ఏది ఏమైనా బోయిన్ చెరువు అక్రమార్కులను వదిలి పెట్టనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు ,టిసిసి సెక్రటరీ యాదగిరి, డివిజన్ ప్రెసిడెంట్ . మల్లికార్జున్ యాదవ్, మహేష్ యాదవ్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ,కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి, మధు గౌడ్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, షహెన్నా, అంజద్, అక్బర్, ఆనంద్, అశోక్, అరవింద్, రాజు, విజయలక్ష్మి, జ్యోతి, రేష్మ, ప్రగతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## అంబర్పేట ఆత్మీయ సమ్మేళనంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మంగళవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అంబర్ పేట నియోజక వర్గంలోని మహారాణా ఫంక్షన్ హాల్ నందు కాలేరు వెంకటేష్, ఎం.ఎల్.ఏ అంబర్ పేట ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి కార్యక్రమం కు ముఖ్య అతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ మహమూద్ ఆలీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఠా గోపాల్ ఎం.ఎల్.ఏ, ముషీరాబాద్,ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ లు, పార్టీ కార్యకర్తలు అభిమానులు విశేషంగా పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి కాలనీ వాసుల సమస్యల పరిష్కారనికి కృషి చేస్తా..: ఉప్పల్ ఎమ్మెల్యే



**తెలంగాణ వీణ/ఉప్పల్:** లక్ష్మారెడ్డి కాలనీ వాసుల సమస్యల పరిష్కారనికి కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం లక్ష్మారెడ్డి కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.తనను భారీ మెజారిటీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ మేకల హనుమంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి,బింగి భరత్,కాలనీ వాసులు తదితరు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ నాకే ఇవ్వాలి: బీజేపీ నేత డిమాండ్

**తెలంగాణ వీణ/పెద్దపల్లి టౌన్:** బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ తనకే ఇవ్వాలని ఆ పార్టీ దళిత నాయకుడు మాతంగి హనుమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. పెద్దపల్లి సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పాదయాత్ర చేయనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా మాతంగి హనుమయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాను గత 30 ఏండ్లుగా పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నానని, కార్యకర్త స్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా అనేక పదవులు పొందినట్లు వివరించారు. 2018 ఎన్నికల్లో బీజేపీ టికెట్ కోసం ప్రయత్నం చేశానని, కానీ దక్కలేదన్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వాలని ఇప్పటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ నాయకులు లాల్‌సింగ్ ఆర్యా, సునీల్ బన్సల్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, అరవింద్ మీనన్, బండి సంజయ్, చంద్రశేఖర్‌ను కలిసి టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.




# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై సీఎంతో చర్చిస్తా...: ప్రొఫెసర్ కోదండరాం

**తెలంగాణ వీణ/ఉప్పల్:** హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, చాలాకాలంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే అంశంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో కొంత సానుకూలంగా ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని,




ముఖ్యంగా చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఒకటి రెండు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, తిరిగి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమస్య సానుకూలంగా పరిష్కారం జరిగే విధంగా త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంపై తనవంతు కృషి చేస్తానని అన్నారు. హైదరాబాద్ జిల్లా సహకార శాఖ అధికారి(డీసీఓ) డి.రమాదేవి మాట్లాడుతూ, తమ శాఖ తరఫున జర్నలిస్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. 2008 లో స్థాపించిన ఈ సొసైటీ లోని సభ్యులందరూ బాధ్యతగా ఉండాలని, సొసైటీ బైలా చట్టం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి పిల్లి రాంచందర్, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, వీరేశం, సీనియర్ జర్నలిస్టులు పులిపలుపుల ఆనందం, షోయబుల్లాఖాన్, బీఆర్ కే మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్న లేఖ...


To

The Chief Secretary,
Government of Adhra Pradesh.
Velagapudi,
Amaravati.

Sir,

**Subject:**General elections to Lok Sabha 2024 and APLA 2024 -Model Code of Conduct-irresponsible and malafide decision of leasing in two helicopters at huge cost at the verge of elections -stop hiring of helicopters – regarding

..........................................................................................................

It has been in the news that the Government of Andhra Pradesh has issued orders to acquire two new helicopters on lease at accost of Rs.1.92 crores per month for the CM's election campaign.As you know the elections to Lok Sabha 2024 and APLA 2024 are due in the next two months and the schedule is expected to be announced any time from now.

Further,when once the schedule is announced the Model Code of Conduct shall come into force and it has to be strictly implemented more by the party in power. **The MCC says that Government transport including official air-crafts, vehicles, machinery and personnel shall not be used for furtherance of the interest of the party in power.**

That being the case, it is shocking to know about hiring of two new helicopters weeks before the elections which is an unwarranted extravagance to gain political advantage. It is a flagrant violation of MCC which will be in place soon after the notification. **Moreover, when the government is unable to pay the retirement benefits of its employees or the GPF amounts for even urgent medical needs for years together,**

**తెలంగాణ వీణ/అమరావతి:** సీఎం జగన్ ఎన్నికల ప్రచారం కోసం రెండు హెలికాప్టర్‌లను అద్దెకు తీసుకోవడాన్ని నిలపండి.ఒక్కో హెలీకాప్టర్‌కు నెలకు రూ. 1.92 కోట్లు చొప్పున రెండింటికి రూ. 3.84 కోట్లు ఖర్చు ప్రజాధనం వృథా చేస్తారా?ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుంది.ఎన్నికల నియమావళి ప్రకారం పార్టీ ప్రచారం కోసం హెలికాప్టర్‌లతో సహా ప్రభుత్వ వాహనాలు వాడరాదు.కావున,హెలికాప్టర్‌లను అద్దెకు తీసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని నిలపండి..

## ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:**ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాఆదేశాలతో మార్చి ఒకటివరకు నిర్వహించనున్న డిజిటల్ లిటరసీ అవగాహన కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికలను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎల్డిఎం డి.నీలాద్రి, పలు బ్యాంక్ అధికారులుపాల్గొన్నారు.

## కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు ఘన స్వాగతం



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:**మంగళవారం ఏలూరు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాధ్ సింగ్ ను ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మర్యాపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తలసాని

**తెలంగాణ వీణ/బేగంపేట్:** పేద, మధ్య తరగతి ప్రజలకు చేయూతను అందించాలనే సదుద్దేశంతో మాజీ నాటి సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి కొండంత అండగా నిలిచినట్లయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, అరుణ శ్రీనివాస్‌గౌడ్, ఆకుల రూప తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ చైర్మన్ పూలే అంబేద్కర్ వారసుడు ప్రముఖ బుద్దిస్ట్ జె బి రాజును కలిసిన డాక్టర్ బరిగెల రమేష్



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ చైర్మన్, పూలే ప్రముఖ బుద్దిస్ట్ అంబేద్కర్ వారసుడు ప్రముఖ మేధావి అంబేద్కర్ యువజన సంఘం జాతీయ సలదారులు కాన్షిరం సహచరుడు జె.బి రాజును తెలంగాణ మెడికల్ జాక్ చైర్మన్ డాక్టర్ బరిగెల రమేష్ కలిసారు ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల రమేష్ కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా అవకాశం కల్పించుటకు మద్దతు ఇవ్వాలని కోరగా తప్పకుండా ఉద్యమమే ఊపిరిగా సాగే,పేదల అభివృద్ధికి కృషి చేసే మీకు తప్పకుండా మా మద్దతు ఉంటుందని మీలాంటి వారికి ఎంపీగా అవకాశం వస్తే సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పిన్నట్టు డాక్టర్ బరిగెల రమేష్ తెలిపారు ఉద్యమకారులు మేధావులు ప్రభుత్వ ప్రయివేటు ఉద్యగస్తులు ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాల మద్దతు ఉన్న తనకే వరంగల్ పార్లమెంట్ టికెట్ వస్తుందని డాక్టర్ బరిగెల రమేష్ ధీమా వ్యక్తం చేసారు.

## ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా పాటించాలి...

### - పివో ఐటిడిఎ ఎం. సూర్యతేజ వెల్లడి...



**తెలంగాణ వీణ/ఏలూరు/కెఆర్ పురం:** రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఎన్నికల నియమావళిని తు.చ తప్పకుండా విధులు నిర్వర్తించాలని పివో ఐటిడిఎ మరియు పోలవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. సూర్యతేజ ఆదేశించారు. మంగళవారం కెఆర్ పురం ఐటిడిఎలో పోలవరం నియోజకవర్గానికి సంబందించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్లు, సిబ్బంది తో కలిసి రాబోయే ఎన్నికల విధులకు సంబంధించిన సమావేశం పివో ఐటిడిఎ ఎం. సూర్యతేజ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్బంగా పివో ఐటిడిఎ సూర్యతేజ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలు మేరకు ఎన్నికల నిర్వహణ పారదర్శకంతో నిర్వహించవలసి వుంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి సంబంధించి ఓటరు జాబితా ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై సమావేశంలో చర్చించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వీరు ఎటువంటి నిర్లక్ష్యం వహించినా వారి ఉద్యోగానికే ముప్పువాటిల్లుతుందని హెచ్చరించారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కారానికి సంబంధిత ఎన్నికల పై అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగియుండాలని తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోటగిరి శ్రీధర్‌ను సత్కరించిన జెడ్పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్...



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఏలూరు పార్లమెంట్ సభ్యులుగా తన పదవీ కాలం ఎంతో సంతృప్తిని చ్చిందని ఎంపి కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు.శుక్రవారం దిశ సమావేశం అనంతరం ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ ను జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి శ్రీధర్ మాట్లాడుతూ ఈ రోజు జరిగిన సమావేశంలో అజెండాలోని అన్ని అంశాలను సమీక్షించడం ఎంతో సంతృప్తిని చ్చిందన్నారు. ఎంపి హోదాలో ఇది ఆఖరి సమావేశంగా బావిస్తున్నానని గత 5 సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యునిగా, రాజకీయవాదినిగా ప్రజలకు అందించిన సర్వీసు తనకు సంతృప్తి ఇచ్చిందన్నారు. ప్రజలు ఆశించిన స్థాయిలో పనిచేసి తన పదవీకాలం ముగింపుతో బయటకు వస్తున్నానన్నారు. నా మనస్సు ఎప్పుడూ తన నియోజకవర్గం చుట్టునే ఉంటుందని ప్రజలకు మేలు చేయడంలో తాను ముందుంటానన్నారు.జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందేలా ఎంపి కోటగిరి శ్రీధర్ సేవలు అందించారన్నారు. రైల్వే అంశాలకు సంబంధించి పార్లమెంట్ దృష్టికి తీసుకువెళ్లడంచేశారన్నారు. ఎంతో సహృద్దులైన ఎంపి కోటగిరి శ్రీధర్ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలుస్తారన్నారు. ప్రజాధరణ కలిగిన ఎంపి కోటగిరి శ్రీధర్ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో తమకు ఎంతో హుందాగా ఎంపి కోటగిరి శ్రీధర్ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులపై ఎటువంటి వత్తిడి లేకుండా ప్రజా ప్రయోజన పనులను సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్లారన్నారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, దిశ కమిటీ సభ్యులు ఉంగుటూరు ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, చింతలపూడి ఎంపిపి డా. బి. రాంబాబు, కైకలూరు సర్పంచ్ వి. వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం-స్పందనలో 218 అర్జీలు స్వీకరణ...

### - సంతృప్తికరమైన రీతిలో అర్జీలు పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులకు నాణ్యతగా పరిష్కారం చూపించడంతోపాటు సకాలంలో అర్జీలను పరిష్కరించడం ధ్యేయంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ పుష్పమణి, హౌసింగ్ పిడి కె. రవికుమార్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, సమగ్రశిక్షా అభియాన్ పివో బి. సోమశేఖర్, ఆర్డివో ఎన్ఎస్ కె. ఖాజావలి, లతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 218 అర్జీలు అందాయన్నారు. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా గడువులోపల పరిష్కరించాలని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా ధరఖాస్తులు రీఓపెన్ అవతున్నాయన్నారు. స్పందన ధరఖాస్తులు రీ ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు నాణ్యతగల పరిష్కార ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని....కొయ్యలగూడెం మండలం పొంగులూరు కు నాగేశ్వరరావు తమయొక్క భూమిని రీ సర్వే చేయించి హద్దులు కేటాయించాలని అర్జీ అందజేశారు. చింతలపూడి మండలంకు చెందిన వెంకటేశ్వరరావు తమ భూమి ఆన్ లైన్ అవ్వడంలేదని అన్ లైన్లో వచ్చేలాగా చేయుమని కోరుతూ అర్జీ అందజేశారు. భోగాపురం కు చెందిన నవ్య జగనన్న కాలనీలో తమ ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తమ పేరు కనిపించడంలేదని కావున ఆన్ లైన్లో తమ పేరు వచ్చేలాగా చేయాలని అర్జీ అందజేశారు. బుట్టాయిగూడెం మండలం బండార్లగూడెం కు చెందిన రాంబాబు తమయొక్క భూమిని గంగరాజు అనేవ్యక్తి అక్రమంగా ఆక్రమించాడని కావున విచారణ, సర్వే చేపట్టి తమ భూమిని తమకు అప్పగించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వస్తువుల నాణ్యత ప్రమాణాలను గుర్తించి కొనుగోలు చేసుకోవాలి....

### - బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బిఐఎస్) వర్క్‌షాప్‌లో ఎపిఎస్ఐ ఆర్డి డైరెక్టర్ జె. మురళి వెల్లడి...

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** స్థానిక ప్రభుత్వాలు పరిపాలనలో ఉపయోగపడే వస్తువుల నాణ్యతా ప్రమాణాలను గుర్తించి కొనుగోలు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎపిఎస్ఐ ఆర్డి డైరెక్టర్ జె. మురళి తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం నందు గ్రామ పంచాయితీ సర్పంచ్ లు మరియు పంచాయితీ కార్యదర్శులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బిఐఎస్) వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ఎపిఎస్ఐ ఆర్డి జె. మురళి మరియు పంచాయితీ రాజ్, సీనియర్ డైరెక్టర్ జె. వినోద్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బిఐఎస్) వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఐఎస్ డైరెక్టర్ జె. వినోద్ మాట్లాడుతూ ప్రతి భారతీయ ఉత్పాధనకు ఇండియన్ స్టాండర్స్ ఇన్స్టిట్యూట్ ఐఎస్ఐ మార్క్ లభించేలా ఉత్పత్తిదారులు ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, నాణ్యత మరియు మన్నికపట్ల బిఐఎస్ ఎలా నిర్ణయం తీసుకుంటుందనే అంశాలపై వివరించారు. ఎపిఎస్ఐఆర్డి డైరెక్టర్ జె. మురళి మాట్లాడుతూ ఐదు రోజులుపాటు జరిగే ఈ వర్క్ షాప్ లో సర్పంచ్ లు మరియు కార్యదర్శులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బిఐఎస్) పుట్టుక మరియు ఎలా అభివృద్ధి చెందినదే విషయాలను తెలియజేస్తూ మార్కెట్ లో ఐఎస్ఐ హాల్ మార్క్ బ్రాండులేని వస్తువులను కొనుటవలన వినియోగదారునికి జరిగే నష్టములను ఈ వర్క్ షాప్ లో వివరంగా తెలియజేశారు.మార్కెట్‌లో లభ్యమయ్యే ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ సాధారణ వస్తువుల వినియోగంపై ప్రతిఒక్కరూ కనీస అవగాహన కలిగియుండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో బిఐఎస్ సీనియర్ ప్యాకల్టీ కె. రాజశేఖర్ మాట్లాడుతూ మార్కెట్ లో లభ్యమయ్యే ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు చేసినట్లయితే ఆర్థిక భారం తగ్గడంతోపాటు మంచి ఉత్పాధన వస్తువుల వినియోగం పెరుగుతుంన్నారు. ఈ వర్క్ షాప్ లో ఏలూరు జిల్లా కు చెందిన 27 మండలముల సర్పంచ్ లు మరియు పంచాయితీ కార్యదర్శులు 300 మంది హాజరై నారు. ఎపిఎస్ఐ ఆర్ డి జాయింట్ డైరెక్టర్ వై. దోసిరెడ్డి , డిస్ట్రిక్ట్ ట్రయినింగ్ మేనేజర్ జి.ప్రసంగిరాజు, జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయితీ అధికారి రజీఉల్లా, ఏలూరు నూజివీడు డివిజనల్ పంచాయితీల పరిపాలన అధికారులు మరియు జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం రిసోర్స్ పర్సన్ లు, డిపిఆర్ సి సిబ్బంది తదితరులు హాజరైనారు.



## హాకీ ఇండియాకు మరో షాక్.. జీతం ఇవ్వట్లేదని సీఈఓ రాజీనామా



హాకీ ఇండియాకు మరో షాక్ తగిలింది. మహిళల జట్టు చీఫ్ కోచ్ జన్నెకె స్కాప్‌మన్ పదవి నుంచి వైదొలిగిన రెండు రోజులకే సీఈఓ ఎలెనా నార్మన్ కూడా రాజీనామా చేసింది. కొన్ని నెలలుగా జీతం చెల్లించడం లేదనే కారణంతో ఆమె పదవి నుంచి వైదొలిగింది. ఆస్ట్రేలియాకు చెందిన ఎలెనా 13 ఏండ్లుగా హాకీ ఇండియా కోచ్‌గా సేవలందించింది.అయితే.. గత మూడు నెలలుగా ఆమెకు జీతం ముట్టలేదు. అంతేకాదు హాకీ ఇండియా పనితీరు పట్ల ఎలెనా కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉంది. దానికి తోడూ సమయానికి శాలరీ ఇవ్వట్లేదు. దాంతో, ఆమె చివరకు సీఈఓ పదవికి రిజైన్ చేసింది.

## నీ దేశమొచ్చా.. నీ ఇంటికొచ్చా.. ఇప్పుడు రారా చూసుకుందాం..! యూఎస్‌లో భారత్-అమెరికా బాక్సర్ల వీధి పోరాటం..



సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న భారత, అమెరికన్ బాక్సర్లు నీరజ్ గోయత్, జేక్ పాల్‌లు అగ్రరాజ్యం అమెరికా నడివీధుల్లో గల్లీ ఫైట్‌కు దిగారు. చాలాకాలంగా ఈ ఇద్దరూ సోషల్ మీడియాలో ఢీ అంటే ఢీ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. జేక్ పాల్ విసిరిన సవాలుకు అమెరికా వెళ్లిన నీరజ్.. అతడి ఊరుతో పాటు జిమ్ దాకా వెళ్లి 'హే.. నీ దేశమొచ్చా.. నీ జిమ్‌కు వచ్చా.. ఇప్పుడు చెప్పు నీ కథేందో..' అంటూ హెచ్చరించాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం కాస్త పిడిగుద్దులు గుద్దుకునేదాకా వెళ్లింది.జేక్ పాల్‌తో నేరుగా మాట్లాడేందుకు గాను అమెరికా వెళ్లిన నీరజ్ అతడిని చూడగానే.. 'జేక్ పాల్.. నేను నా మాటకు కట్టుబడి ఉన్నా. నేను ఇక్కడ ఉన్నా. నీ దేశమొచ్చా. నీ స్వంత నగరంలో ఉన్నా. నీ జిమ్ ముందే ఉన్నా. ఇప్పుడు తిట్టు నన్ను. నువ్వు ట్రాన్స్‌లేషన్ యాప్‌ను వాడుకుంటూ నన్ను భారతీయ భాషలో తిడుతున్నావు. నీకు దమ్ముంటే ఇప్పుడు తిట్టు..' అంటూ పాల్‌ను ప్రశ్నించాడు. ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి వాగ్వాదం కాస్తా కొట్టుకునేదాకా వెళ్లింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టంట హల్‌చల్ చేస్తోంది.

## గేల్ 10 సిక్సర్లతో విరుచుకుపడినా.. తెలంగాణకు తప్పని ఓటమి



వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ మరోసారి సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. విధ్వంసక ఓపెనర్ అయిన గేల్ ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్‌లో తన ప్రతాపం చూపించాడు. తెలంగాణ టైగర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న గేల్ సోమవారం వీవీఐపీ ఉత్తర్‌ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌరల్లకు చుక్కలు చూపించాడు. 270 పరుగుల ఛేదనలో ఈ డాషింగ్ బ్యాటర్ ఏకంగా 10 సిక్సర్లు బాదాడు.ఓ వైపు వికెట్లు పడుతున్నా ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేస్తూ 46 బంతుల్లోనే 94 రన్స్ చేశాడు. ఆరో వికెట్‌కు కంది శశికాంత్ రెడ్డితో కలిసి గేల్ 93 పరుగులు జోడించాడు. అయితే.. సెంచరీకి ఆరు పరుగుల దూరంలో వికెట్ పారేసుకున్నాడు. అతడు ఔటయ్యే సరికి తెలంగాణ టైగర్స్ స్కోర్.. 198-7.

## రంజీలలో సంచలనం.. సెంచరీలతో కదం తొక్కిన 10, 11 నెంబర్ బ్యాటర్లు.. తమిళ తంబీలు ఫుల్ హ్యాపీ!



దేశవాళీ క్రికెట్‌లో భాగంగా జరుగుతున్న రంజీ ట్రోఫీ - 2024లో సంచలనం నమోదైంది. ముంబై - బరోడా మధ్య జరుగుతున్న క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో ముంబై పది, పదకొండో నెంబర్ బ్యాటర్లు సెంచరీలతో సరికొత్త చరిత్ర సృష్టించారు. బరోడాతో మ్యాచ్‌లో భాగంగా రెండో ఇన్నింగ్స్‌లో పదో నెంబర్ బ్యాటర్ తనూశ్ కొటియాన్ (129 బంతుల్లో 120 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్సర్లు), తుషార్ దేశ్‌పాండే (129 బంతుల్లో 123, 10 ఫోర్లు, 8 సిక్సర్లు) లు సెంచరీలతో కదం తొక్కారు. ఈ ఇద్దరూ కలిసి ఆఖరి వికెట్‌కు ఏకంగా 232 పరుగులు జోడించడం గమనార్హం. దేశ్‌పాండే.. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న విషయం తెలిసిందే. గత సీజన్‌లో అతడు చెన్నై విజయాలలో కీలకపాత్ర పోషించాడు.

### 1946 తర్వాత ఇప్పుడే..


రంజీ క్రికెట్‌లో 10, 11వ నెంబర్ బ్యాటర్లు సెంచరీలు చేయడం ఇది రెండోసారి మాత్రమే. అంతకుముందు 1946లో చందు సర్వతె (124 నాటౌట్), షుటె బెనర్జీ (121)లు ఈ ఘనత అందుకున్నారు. అంతేగాక ఆఖరి వికెట్‌కు ఇన్ని పరుగులు జోడించడం కూడా ఇదే రికార్డు.

## రాంచీ టెస్టులో ఇంగ్లండ్ మూడో రోజే ఓడిపోయింది.. మాజీ కెప్టెన్

సుదీర్ఘ ఫార్మాట్‌లో 'బజ్ బాల్' ఆటతో కొత్త ఒరవడి సృష్టించిన ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనలో బొక్కబోర్లాపడింది. దూకుడే మంత్రగా ప్రత్యర్థుల పని పట్టిన బెన్ స్టోక్స్ సేన ఉప్పల్ టెస్టులో బోణీ కొట్టినా.. ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచుల్లో ఓడి సిరీస్ కోల్పోయింది. రాంచీలో జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ దారుణ ఓటమి అనంతరం భారత్‌లో బజ్ బాజ్ తుస్సుమందని మాజీలంతా కామెంట్లు పెడుతున్నారు. తాజాగా స్టోక్స్ సేన సిరీస్ ఓటమిపై ఆ దేశ మాజీ కెప్టెన్ నాసీర్ హుస్సేన్ స్పందించాడు.భారత్ పర్యటనలో బజ్ బాల్‌కు పెద్ద పరీక్షే ఎదురుకానుందని ముందే ఇంగ్లండ్‌ను హెచ్చరించిన రాంచీలో నాలుగో రోజు కాదు మూడో రోజే ఇంగ్లండ్ జట్టు ఓడిపోయిందని అతడు అన్నాడు. 'రాంచీ టెస్టులో ఇంగ్లండ్ మూడో రోజు నే మ్యాచ్‌ను కోల్పోయింది. భారత్ చాలా గొప్పగా ఆడింది. సిరీస్ ఆసాంతం అద్భుతంగా ఆడిన టీమిండియాకు క్రెడిట్ ఇవ్వాల్సిందే. స్టార్ ఆటగాళ్లు లేకున్నా కుర్రాళ్లు అదరగొట్టారు.ఒకవేళ రాచీలో ఇంగ్లండ్‌లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 46 కంటే మరో 100 పరుగులు లభించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ సొంత గడ్డపై టీమిండియాకు గొప్ప రికార్డు ఉంది. అందుకని భారత్ చేతిలో ఓడిపోవడం అవమానకరం కాదు. ఇలాంటి టెస్టు సిరీస్‌లో మనం ఎక్కడ పొరపాట్లు చేశాం అనేది విశ్లేషించుకోవాలి' అని హుస్సేన్ తెలిపాడు. వైజాగ్, రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్ భరతం పట్టిన టీమిండియా రాంచీలోనూ రఫ్ఫాడించింది. కుర్రాళ్లు ధ్రువ్ జురెల్(90, 39 నాటౌట్), యశస్వీ జైస్వాల్(73), శుభ్‌మన్ గిల్(55 నాటౌట్) లు అద్భుతంగా రాణించారు. ఒత్తిడిలోనూ సాధికారిక ఇన్నింగ్స్ ఆడారు. ఇక బౌలింగ్ యూని ట్‌లో కుల్దీప్ యాదవ్, అశ్విన్‌లు ఇంగ్లండ్‌ను తిప్పేశారు. అయితే.. మూడో రోజు పట్టుబిగించిన రోహిత్ సేన అనూహ్యంగా నాలుగో రోజు తడబడింది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్లు టామ్ హర్ట్లే, షోయబ్ బషీర్‌ల ధాటికి 120 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో క్రీజులోకి వచ్చిన ధ్రువ్ జురెల్(39 నాటౌట్), శుభ్‌మన్ గిల్(55 నాటౌట్)తో కలిసి ఆచితూచి ఆడాడు. వీళ్లిద్దరూ ఆరో వికెట్‌కు 72 పరుగులు జోడించి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించారు.



## ఇంగ్లండ్ సిరీసే కాదు.. ఐపీఎల్‌లోనూ కోహ్లీ ఆడకపోవచ్చు..!



ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ పుత్రోత్సాహంలో

మునిగితేలుతున్నాడు. విరాట్ భార్య అనుష్క శర్మ ఇటీవలే లండన్‌లో మగబిడ్డ 'అకాయ్'కు జన్మనిచ్చింది. దాంతో, అక్కడే ఉండిపోయిన కోహ్లీ కుటుంబంతో సమయం గడుపుతున్నాడు. అయితే.. అతడు భారత్‌కు ఎప్పుడు వస్తాడు? జట్టుతో ఎప్పుడు కలుస్తాడు? అనేది ఎవరికీ తెలియడం లేదు. బీసీసీఐ కూడా కోహ్లీ రీ-ఎంట్రీపై ఇప్పటివరకూ ప్రకటన చేయలేదు.ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు దూరమైన కోహ్లీ ఐపీఎల్ 17వ సీజన్‌లోనూ కూడా ఆడకపోవచ్చని అన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్ మాదరిగానే 17వ సీజన్‌లోనూ విరాట్ కోహ్లీ పరుగుల వరద పారిస్తాడా? అనే ప్రశ్నకు గవాస్కర్ సరదాగా జవాబిచ్చాడు. కోహ్లీ ఆడుతాడా? లేదా తెలియదు. కొన్ని కారణాల వల్ల అతడు క్రికెట్ ఆడడం లేదు. బహుశా ఐపీఎల్‌లోనూ విరాట్ ఆడకపోవచ్చు అని గవాస్కర్ వెల్లడించాడు.

## 'రాంచీ' హీరో అరుదైన ఫీట్.. 22 ఏండ్లలో తొలి కీపర్‌గా రికార్డు



రాంచీ టెస్టులో అసమానం పోరాటంతో భారత్‌కు అద్భుత విజయాన్ని అందించిన ధ్రువ్ జురెల్ అరుదైన ఫీట్ సాధించాడు. అరంగేట్రం టెస్టు సిరీస్‌లోనే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. దాంతో, భారత టెస్టు చరిత్రలో 22 ఏండ్ల తర్వాత ఈ అవార్డు అందుకున్న తొలి వికెట్ కీపర్‌గా జురెల్ రికార్డు సృష్టించాడు.మొత్తంగా.. తొలి సీరీస్‌లోనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలిచిన రెండో వికెట్ కీపర్‌గా రికార్డు నెలకొల్పాడు. జురెల్ కంటే ముందు అజయ్ రత్రా ఈ ఘనత సాధించాడు. 2002లో వెస్టిండీస్‌పై టెస్టు సిరీస్‌లో అరంగేట్రం చేసిన అజయ్.. 115 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యాడు.

## రంజీ సెమీస్ బెర్తులు ఖరారు.. ఆ నాలుగు జట్లు ఇవే..

దేశవాళీలో ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ తుది అంకానికి చేరుకున్నది. ముంబై - బరోడా మధ్య కొద్దిసేపటి క్రితమే మ్యాచ్ డ్రా గా ముగిసిన నేపథ్యంలో సెమీస్‌లో ఆడబోయే నాలుగు జట్లూ తమ బెర్తులను ఖాయం చేసుకున్నాయి. క్వార్టర్స్‌లో విదర్భ - కర్నాటక, ముంబై - బరోడా, సౌరాష్ట్ర - తమిళనాడు, మధ్యప్రదేశ్ - ఆంధ్రలు తలపడ్డాయి. ఈ 8 జట్లలో కర్నాటక, బరోడా, సౌరాష్ట్ర, ఆంధ్రలు క్వార్టర్స్‌లోనే ఇంటిబాట పట్టాయి.డిఫెండింగ్ ఛాంపియన్ సౌరాష్ట్రను ఓడించిన తమిళనాడు.. తొలి సెమీస్ బెర్తను ఖాయం చేసుకోగా విజయానికి అత్యంత చేరువగా వచ్చి నాలుగు పరుగుల తేడాతో ఆంధ్రాను ఓడించిన మధ్యప్రదేశ్ సెమీస్‌కు వెళ్లిన రెండో జట్టు. ఇక నేడు కర్నాటకను 127 పరుగుల తేడాతో ఓడించిన విదర్భ సెమీస్‌లోకి ప్రవేశించగా బరోడాతో మ్యాచ్ డ్రాగా ముగియడంతో ముంబై జట్టు సెమీస్ గడపతొక్కింది. తొలి ఇన్నింగ్స్ లీడ్ కారణంగా ముంబై.. సెమీస్‌కు అర్హత సాధించింది.ముంబై - బరోడా మ్యాచ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన ముంబై 384 పరుగులు




చేయగా బరోడా 348 పరుగులకే ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 569 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం బరోడా.. 30 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది.

# ఉప్పల్ స్టేడియంలో మార్చి 1 నుంచి సెలబ్రెటీ క్రికెట్ మ్యాచ్



**హైదరాబాద్ :** ఉప్పల్ స్టేడియంలో మార్చి ఒకటో తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే టీ20 సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ సీపీ తరుణ్‌జోషి తెలిపారు. ఫిబ్రవరి 17వ తేదీన ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 పోటీలలో భాగంగా మార్చి 1వ తేదీ నుంచి ఉప్పల్‌లో జరుగనున్నాయని సీపీ తెలిపారు. ఇందులో భాగంగా బందోబస్తుపై డీసీపీలు, అదనపు డీసీపీలు తదితర సిబ్బందితో నెరెడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ ఇండస్ట్రీలకు చెందిన సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావడం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుందని, అందుకు తగ్గట్టుగా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీ సూచనలు చేశారు. టిక్కెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, స్టేడియంలో కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకే ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు పద్మజ, కరుణాకర్, అరవింద్ బాబు, ఏసీపీలు శ్రీధర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, నరేష్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# 10 సంవత్సరాల క్రితం మొదటి హిట్, అసలు విషయం చెప్పేసిన ఎస్తర్..



కన్నడ నటి అయిన ఎస్తర్ కి మొదటి పెద్ద విజయం ఇచ్చిన సినిమా 'భీమవరం బుల్లోడు'. ఇది ఆమెకి రెండో సినిమా, సునీల్ ఇందులో కథానాయకుడు, ఉదయ్ శంకర్ దర్శకుడు, దగ్గుబాటి సురేష్ బాబు నిర్మాత. ఈ సినిమా వాణిజ్యపరంగా పెద్ద హిట్ అయింది. చిన్న బడ్జెట్ లో తీసిన ఈ సినిమాలోని పాటలు అప్పట్లో అందరి నోట్లో నానుతూ ఉండేవి. కమెడియన్ గా వున్న సునీల్ కథానాయకుడిగా సినిమాలు చేస్తున్నప్పుడు చేసిన సినిమా ఇది. ఈ సినిమా విమర్శకుల ప్రసంశలు పొందలేదు కానీ, వాణిజ్యపరంగా సురేష్ బాబుకి డబ్బులు తెచ్చి పెట్టింది. ఈ సినిమా విడుదలై నేటికీ పది సవంత్సరాలు అయింది, అంటే ఫిబ్రవరి 27, 2014లో విడుదలైంది. ఇందులో కథానాయకురాలిగా చేసిన ఎస్తర్ నొరోన్హా కి ఇది రెండో సినిమా, మొదటి విజయం ఆమె కెరీర్ లో ఇది. ఈ 'భీమవరం బుల్లోడు' సినిమాకి ఆమె ఎలా ఎంపికైంది అనే విషయం గురించి ఆమె చెపుతూ, ఆమె మొదటి సినిమా తేజ దర్శకత్వంలో వచ్చిన '100 అబద్దాలు' అని చెప్పింది. ఆ సినిమా షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తి చేసాక దర్శకుడు తేజ ఆ షూటింగ్ రషెస్ రామానాయుడు స్టూడియోలో చూస్తున్నారు. అప్పుడే నిర్మాత సురేష్ బాబు 'భీమవరం బుల్లోడు' సినిమాలో హీరోయిన్ కోసం వెతుకుతున్నారు, అప్పటికే చాలామందిని తెలిసిన వాళ్ళని, కొత్తవాళ్ళని కూడా ఆడిషన్ చేశారు, కానీ ఎందుకో అతనికి నచ్చలేదు. "రామానాయుడు స్టూడియోస్‌లో '1000 అబద్దాలు' షూటింగ్ సినిమా వీడియో ఎడిట్ అవుతుండగా, సురేష్ సర్ చూసారు. ఆ వీడియోలో ఒకే టేక్‌లో ఏకపాత్రాభినయం చేసిన ఆలయ సన్నివేశానికి అతను ఎంతో ఇంప్రెస్ అయి, వెంటనే తేజ గారితో చెప్పి నన్ను రామానాయుడు స్టూడియోస్‌కి పిలవమని అడిగారు," అని అప్పటి విషయం చెప్పింది ఎస్తర్.

# సినిమాటోగ్రాఫర్‌ను పెండ్లి చేసుకున్న కందిరీగ హీరోయిన్.. పిక్స్ వైరల్!





రామ్ పోతినేని హీరోగా వచ్చిన కందిరీగ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించిన అక్ష గుర్తుందా! వరంగల్ బిడ్డగా తెలంగాణ యాసలో ఆమె మెస్మరైజ్ చేసింది. యువత సినిమాతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేసిన అక్ష పార్ధసాని.. కొత్తలో వరుస ఆఫర్లనే కొట్టేసింది. కానీ అవేవీ ఆమెకు పెద్దగా సక్సెస్ తీసుకురాలేకపోయింది. ఈ క్రమంలో 2017లో తెలుగు సినీ ఇండస్ట్రీకి దూరమైన అక్ష.. ఇప్పుడు పెండ్లి చేసుకుని మళ్లీ వార్తల్లోకి వచ్చింది. టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గిపోవడంతో బాలీవుడ్‌కు మకాం మార్చిన అక్ష.. అప్పుడప్పుడు పలు వెబ్ సిరీస్‌ల్లో నటిస్తోంది. ఈ క్రమంలోనే సినిమాటోగ్రాఫర్ కౌశల్‌తో పరిచయం ప్రేమలో పడింది. కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట.. పెద్దల్ని ఒప్పించి తాజాగా ఫిబ్రవరి 26వ తేదీ సోమవారం నాడు పెండ్లి చేసుకున్నారు. ఇరు కుటుంబసభ్యులు, కొద్దిమంది సన్నిహితుల మధ్య వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. గోవాలో జరిగిన డెస్టినేషన్ వెడ్డింగ్‌కు సంబంధించిన ఫొటోలను అక్ష, కౌశల్ సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఈ పిక్స్ ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# రాడిసన్ హొటల్ డ్రగ్స్ పార్టీలో డైరెక్టర్ క్రిష్.. నిర్ధారించిన పోలీసులు



గచ్చిబౌలి రాడిసన్ హొటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతోపాటు.. రాడిసన్ హొటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌లోని స్టార్ హొటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హొటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హొటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

# లోక్‌సభ ఎన్నికల బరిలో అక్షయ్ కుమార్..? చాందినీచౌక్ నుంచి బరిలో దింపే యోచనలో బీజేపీ



లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. మరో పది రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ కూడా విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో అన్ని పార్టీలు ఎన్నికలకు సమాయాత్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశాయి. ఇక దేశరాజధాని ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగా మారబోతున్నాయి. అక్కడ అధికార ఆప్, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు కుదిరిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మొత్తం 7 లోక్‌సభ స్థానాలు ఉండగా ఆప్ నాలుగింట్లో, కాంగ్రెస్ మూడింట్లో బరిలోకి దిగబోతోంది. గత ఎన్నికల్లో ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సారి ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ఆప్, కాంగ్రెస్ పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి. కానీ, బీజేపీ సైతం ఈ ఎన్నికల్లో కూడా ఢిల్లీని క్లీన్‌స్వీప్ చేయాలని చూస్తోంది. ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్‌కి గట్టి పోటీ ఇచ్చేందుకు ఏడు స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే ఓ లోక్‌సభ స్థానం నుంచి స్టార్ నటుడిని బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. స్థానికతను దృష్టిలో ఉంచుకొని బాలీవుడ్ యాక్షన్ హీరో అక్షయ్ కుమార్‌ని లోక్‌సభ బరిలో నిలపబోతోందని సమాచారం. చాందినీ చౌక్ నుంచి అక్షయ్ పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే పార్టీ నేతలు అక్షయ్‌ను ఒకసారి సంప్రదించారని సదరు కథనాలు వెల్లడించాయి. అయితే, దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.

# పంకజ్ ఉధాస్ నివాసం నుంచి మొదలైన అంతిమ యాత్ర..

గజల్ దిగ్గజం, పద్మశ్రీ పంకజ్ ఉధాస్ అంతిమయాత్ర మొదలైంది. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని పంకజ్ నివాసం నుంచి ఆయన పార్థివదేహాన్ని బయటికి తీశారు. పూలతో అలంకరించిన ఓ వాహనంపై యాత్రగా ఆ పార్థివదేహాన్ని శ్మశానానికి తరలిస్తున్నారు. పంకజ్ ఉధాస్ అంతిమయాత్రకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు. కాగా, గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పంకజ్ ఉధాస్ సోమవారం ఉదయం కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 72 ఏళ్లు. ఉధాస్ మరణవార్తను ఆయన కుమార్తె నయాబ్ ఇన్‌స్టా వేదికగా తెలియజేశారు. పలువురు ప్రముఖులు, నెటిజన్లు ఉధాస్ మృతికి సంతాపాలు తెలియజేశారు.




రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email:
telanganaveenaofficial@gmail.com
Website:
https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written